విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## పెరుగుతున్న ఎండల తీవ్రత

### అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన



న్యూఢిల్లీ,మే27 (చట్టం) న్యూస్: దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని,

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 133 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi గురువారం 28 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## మోడీ 12 ఏళ్ల పాలనపై పెద్ద ఎత్తున ప్రచారం

- జూన్ 5 నుంచి 21 వరకు వివిధ కార్యక్రమాలు
- మోడీ నాయకత్వంలో ఆర్థికంగా బలపడ్డ భారత్
- జగన్ జనంలో లేకపోవడమే పెద్ద శాపం
- మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ,మే27 (చట్టం) న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ దేశ పగ్గాలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలపడిందని, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. పేదరిక నిర్మూలన, ఉచిత బియ్యం పంపిణీ, భీమా పథకాలు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగిందన్నారు.
జూన్ 5 నుంచి 21 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా మోదీ పాలనలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 8 నుంచి 14 వరకు కేంద్ర నిధులతో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులను సందర్శిస్తామని, జూన్ 12 నుంచి 14 వరకు మీడియా సమావేశాల ద్వారా మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు

మిగతా 2వ పేజీలో..

# సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే
- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే
- వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు



అమరావతి,మే27(చట్టం) న్యూస్: విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే

మిగతా 2వ పేజీలో..

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

### వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

కాళేశ్వరం,మే27 (చట్టం) న్యూస్: కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని

మిగతా 2వ పేజీలో..

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

- సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేసిన చరిత్ర వారిది
- డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారు
- పదో తరగతి పేపర్ లీక్ చరిత్ర వారిదని మరచిపోవద్దు
- మహానాడులో వైసిపి తీరును ఎండగట్టిన లోకేశ్



అమరావతి,మే27 (చట్టం) న్యూస్: గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్

మిగతా 2వ పేజీలో..

## ఉగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

### బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు

### ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స



బెంగళూరు,మే27 (చట్టం) న్యూస్: ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల

మిగతా 2వ పేజీలో..

## అట్టహాసంగా టిడిపి మహానాడు ప్రారంభం

- పార్టీ జెండా అవిష్కరించిన సిఎం చంద్రబాబు
- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి
- హాజరైన పార్టీ ప్రముఖులు, పోలిట్ బ్యూరో సభ్యులు




అమరావతి,మే27(చట్టం) న్యూస్ : తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు-2026 వేడుకలు అమరావతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ

మిగతా 2వ పేజీలో..

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ,మే27 (చట్టం) న్యూస్: తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ

మిగతా 2వ పేజీలో..

## పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య

### సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం

వాషింగ్టన్,మే27(చట్టం) న్యూస్: అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ పాత్రపై అగ్రరాజ్య సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం వ్యక్తం చేశారు. పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌తో శత్రుత్వం నేపథ్యంలో పాకిస్థాన్ నిష్పాక్షిక మధ్యవర్తిగా వ్యవహరించలేదని గ్రాహం అభిప్రాయపడ్డారు. ఇరాన్‌తో శాంతి చర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాకిస్థాన్ ఆసక్తి కనబరచలేదు. అబ్రహం ఒప్పందాల్లో చేరేది లేదని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో పాక్‌పై గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశం మధ్యవర్తిగా వ్యవహరించడం మరింత సమస్యాత్మకం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ సుదీర్ఘ కాలంగా ద్వేషంతో రగిలిపోతోంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయి. అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలి. పాక్ ఎయిర్‌బేస్‌లో ఇరాన్ సైనిక విమానాలు పార్క్ చేసి ఉన్నట్టు ఇటీవల వచ్చిన వార్తలు అవాస్తవాలని కొట్టిపారెయ్యలేం' అని గ్రాహం పేర్కొన్నారు.

## అనంతుని ఆభరాణాలు మాయం

### సంచనలంగా మారిన డిజిపి నివేదిక

తిరువనంతపురం,మే27 : ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ కేరళ డీజీపీ వెల్లడించడంతో ఆలయ భద్రతపై భక్తుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్వామివారి ఆభరణాలు కనిపించకుండా పోయాయని కేరళ హోంశాఖ సెక్రటరీకి డీజీపీ సమర్పించిన నివేదిక చర్చనీయాంశమైంది. డీజీపీ నివేదిక ప్రకారం.. ఆలయం నుంచి సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు అదృశ్యమయ్యాయి. వాటిలో వైరమ్ నామంగా పిలువబడే వజ్రాల ఆభరణం కూడా ఉంది. అధికారిక రికార్డుల ప్రకారం

మిగతా 2వ పేజీలో..

# టిడిపి మహానాడుకు రికార్డు స్థాయిలో స్పందన

**మహానాడులో పాల్గొన్న ఆరు లక్షల మంది**



అమరావతి,మే27 : తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు రికార్డు స్థాయిలో స్పందన లభించింది. హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన ఈ మహానాడులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్లస్టర్లతో పాటు తెలంగాణ, అండమాన్, ఇతర దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. మొత్తం ఆరు లక్షల మంది కార్యకర్తలు మహానాడులో పాల్గొన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల ద్వారా కార్యకర్తలు తమ ఐడీ కార్డులతో హాజరు నమోదు చేసుకున్నారని తెలిపారు. రామ్మోహన్ నాయుడు ఈ ప్రకటన చేయగానే మహానాడులో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. ఒక ప్రాంతీయ పార్టీ హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు నిర్వహించడం, లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనడం రికార్డు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## మండలంలోని లైసెన్సు లేకుండా విత్తనాలు ఫర్టిలైజర్ అమ్మిన వారిపై 420 కేసు తప్పనిసరిలి

**రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి,**





**వెల్గటూర్,మే 27 (చట్టం):** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం లోని ఫర్టిలైజర్స్ షాప్స్ ని తనిఖీ చేయడం జరిగింది. ఏ ఫర్టిలైజర్ అయినా జి ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మరాదు అని చెప్పడం జరిగింది. పత్తి విత్తనాలు Bt-III మరియు న్ విత్తనాలు అమ్మినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. బిల్లు బుక్స్, స్టాక్ రెజిస్టర్స్ తనిఖీ చేయడం జరిగింది. మండలంలోని ఏ గ్రామంలో అయినా లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ అమ్మిన వారిపై 420 కేసు పెట్టడం జరుగుతుంది అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఉదయకుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, పాల్గొన్నారు.

## మోడీ 12 ఏళ్ల పాలనపై పెద్ద ఎత్తున ప్రచారం

**మొదటి పేజి తరువాయి..**

వివరిస్తామని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ హైవేలు, గ్రీన్ కారిడార్లు, రైల్వే అభివృద్ధి పనుల వల్ల ఉద్యోగ అవకాశాలు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. దేశ జీడీపీ గణనీయంగా పెరిగిందని, భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేరుకుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ప్రపంచ దేశాల్లో భారత్‌కు, ప్రధాని మోదీకి గౌరవం పెరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇకపోతే జనంలో లేకపోవడమే జగన్‌కున్న అసలు సమస్య అని, ఏపీ వ్యాప్తంగా నిరసనలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపునివ్వడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసలు జగన్ ఈ నిరసనలు ఎందుకు చేస్తున్నారో ఆయనకైనా స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎలాంటి హామీలనూ అమలు చేయలేదని జగన్ విమర్శిస్తున్నారని, అలా మాట్లాడే ముందు ఆయన క్షేత్రస్థాయి సమాచారాన్ని తెలుసుకోవాలని హితవుపలికారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన సత్యకుమార్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే ప్రతి నెలా ఒకటో తారీఖునే లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం నెలకు దాదాపు 33 వేల కోట్ల రూపాయలను నేరుగా అందిస్తున్నామని తెలిపారు. అలాగే 'అన్నదాత సుఖీభవ' కింద కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ నిధులతో కలిపి రాష్ట్రంలోని రైతులకు నిబంధనల ప్రకారం రూ.20,000లను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. దీంతో పాటూ 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళు తున్నాయని వివరించారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు పథకం ద్వారా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళలందరూ రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ప్రయాణాలు సాగిస్తున్నారని గుర్తుచేశారు. గతంలో కూడా జగన్ ఒక కోటరీని ఏర్పాటు చేసుకొని, కేవలం వాళ్లు చెప్పిన విషయాలనే వింటూ 'క్లౌడ్ నైన్' లో తిరిగేవారని.. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉన్నట్టు తనకు అనిపిస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. 'పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది' అన్న చందంగా జగన్ వైఖరి ఉందన్న సత్యకుమార్.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు ఎటువంటి అరాచకాలు జరిగాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. మొన్నటి ఎన్నికల్లోనే రాష్ట్ర ప్రజలు మీ అరాచకాలను చూసి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేశారు. ఇక ఎన్నికల సంఘం చేపట్టే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియ గురించి జగన్‌కు కనీస అవగాహన ఉందో లేదో తెలియదని మంత్రి వ్యాఖ్యానించారు. ఇది రాజ్యాంగబద్ధంగా ఎప్పటికప్పుడు జరిగే ప్రక్రియ అని, ఓటర్లు ఎవరికీ అన్యాయం జరగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చేలా చేసేందుకే ఈ సవరణలు ఉంటాయన్నారు. ఎవరైనా ఓటు మార్చుకోవాలన్నా, డూప్లికేషన్ లేదా దొంగ ఓట్లను తొలగించాలన్నా ఈ ప్రక్రియ ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ బాధ్యతాయుతమైన ప్రక్రియలను పక్కనబెట్టి, అసలు ఆంధ్రప్రదేశ్‌ను పశ్చిమ బెంగాల్‌తో జగన్ ఎందుకు పోలుస్తున్నారో ఆయనకే తెలియాలని మంత్రి సత్యకుమార్ ప్రశ్నించారు.

# సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

**మొదటి పేజి తరువాయి..**

మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో



కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లేస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

**మొదటి పేజి తరువాయి..**

బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టు కోవాలని సూచించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతగరతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతగానో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు చాలా పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లను తాళ్లతో కట్టలేదని తేల్చిచెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు వైసీపీ ఎలా వచ్చిందో చూశామని.. ప్రజల దగ్గరకు టీడీపీ నేతలు వెళ్లాలని.. వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలాగా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం చాలా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళ్తున్నప్పుడు తొలిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, రైల్వేజోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమకు ్గ÷టైర్ జెట్ పరిశ్రమ తీసుకువచ్చామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

**మొదటి పేజి తరువాయి..**

25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## ఉంగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

**మొదటి పేజి తరువాయి..**

ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**మొదటి పేజి తరువాయి..**

పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.

## అట్టహాసంగా టిడిపి మహానాడు ప్రారంభం

**మొదటి పేజి తరువాయి..**

కేంద్ర కార్యాలయానికి చేరుకుని మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. టీడీపీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావుకు నివాళులు అర్పించారు. ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో 1851 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక క్లస్టర్‌ను ÷లినీ-చిజా కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా అనుసంధానిస్తూ నాయకులు, కార్యకర్తలతో మమేకం కానున్నారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మహానాడు ప్రత్యేకంగా 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర, సామాజిక సేవలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా 'కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవలో టీడీపీ' వంటి అంశాలపై కూడా కీలక చర్చలు జరుగనున్నాయి. మహానాడులో మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. ఇప్పటికే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు, పసుపు జెండాలతో కేంద్ర కార్యాలయాన్ని అలంకరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలను పార్టీ శ్రేణులు 'పసుపు పండుగ'గా అభివర్ణిస్తున్నాయి. ఉదయం 10:40 గంటలకు చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రసంగించారు. రాబోయే రాజకీయ వ్యూహాలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ బలోపేతం, యువత, మహిళల పాత్రపై పలువురు నేతలు కీలక సందేశాలు ఇచ్చారు. మహానాడు-2026 ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశర ఇవ్వడంతో పాటు, గ్రామస్థాయి కార్యకర్తలతో ప్రత్యక్ష అనుసంధానం పెంచడంపై టీడీపీ హై కమాండ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## అనంతుని ఆభరాణాలు మాయం

**మొదటి పేజి తరువాయి..**

వైరమ్ నామాన్ని మరమ్మతుల కోసం కొన్ని నెలల కిందట ఆలయం నుంచి బయటకు తీసుకెళ్లారు. కానీ, ఆ తర్వాత దానిని తిరిగి తీసుకురాలేదు. అదే విధంగా ఆరు నెలల కిందట ఆలయం నుంచి తీసుకెళ్లిన బంగారు దీపం కూడా కనిపించకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి భద్రతను పటిష్ఠం చేయాలని హోం శాఖ సెక్రటరీని కోరారు. సందర్భంగా స్వామివారి విలువైన ఆభరణాల నిర్వహణపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. అన్ని బంగారు, వెండి వస్తువులను సురక్షిత ఖజానాలకు తరలించాలని నివేదికలో పేర్కొన్నారు. సరైన తనిఖీ లేకుండా ఏ వ్యక్తినీ లోపలికి అనుమతించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కానుకలను ప్రత్యేక లాకర్లలో భద్రపరచాలనీ సూచించారు. మరోవైపు స్వామివారి ఆభరణాలు అదృశ్యం కావడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పద్మనాభ స్వామివారి శతాబ్దాల నాటి సంపద నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

**మొదటి పేజి తరువాయి..**

బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

# తొలిసారి హైబ్రిడ్ విధానం మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు







**నార్పల మే 27, (చట్టం) న్యూస్ :** శింగనమల నియోజకవర్గం నార్పల మండలం క్లస్టర్ 07 నార్పల కేసేపల్లి మధ్యలో VRR ఫంక్షన్ హాల్ నందు 08 క్లస్టర్ బి పప్పూరు సాయి బాబు గుడి ప్రవేట్ కమ్యూనిటీ హాల్ నందు మహానాడు కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో పాల్గొన్న లిజిల్లా కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షులు,ఆర్టీసీ రీజినల్ చెర్మన్ పూల నాగరాజు గారు,నియోజకవర్గం పరిశీలకులు, ఆంధ్రా సీడ్ కార్పొరేషన్ చేర్మెన్ మన్నే సుబ్బారెడ్డి గారు, ద్విసభ్య కమిటీ సభ్యులు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు గారు, జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు గారు
ముందుగా జండా వందనం, తారకరామారావు గారికి ఘన నివాళులు అనంతరం హాజరు నమోదు చేసిన నాయకులు కార్యకర్తలు
స్త్రీ శక్తి, కార్యకర్త అధినేత, యువత భవిష్యత్తు అనే కార్యక్రమాలతో మహానాడు జరుగుతోంద కేంద్ర కార్యాలయంలో నుంచి మహానాడులో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన నాయకులు, కార్యకర్తలు ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్ ద్వారా మహానాడుని నిర్వహిస్తున్నారు, పొదుపు చర్యల్లో భాగంగా 1845 క్లస్టర్ల నుంచి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు తమ తమ పరిధిలో ఉన్న క్లస్టర్లలో పాల్గొని అవకాశాన్ని కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తలారి కుళ్లాయప్ప,సాగునిటి సంఘము అధ్యక్షులు నాగార్జున నాయుడు,సొసైటీ అధ్యక్షులు మహేష్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరనాయుడు, ఎర్రినాగప్ప,క్లస్టర్ ఇంచార్జ్ లు జూశ్రీ లక్ష్మి నారాయణ,జాఫర్ వలి,డాక్టర్ సెల్ లక్ష్మి నాయుడు,నియోజకవర్గ పోల్ మేనేమెంట్ నాగభూషణ యూనిట్ ఇంచార్జ్ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,బుత్ ఇంచార్జ్ లు,మండలం లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల, స్త్రీలపై జరిగే హింసను అపుదాం, వారికి అండగా ఉందాం .

### మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న వైస్ చైర్ పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు.

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం నందు రైతు వేదికగా జరిగిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా సఖి (బాలికల, స్త్రీల) పై అవగాహన కార్యక్రమము సమావేశం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కుటుంబంలో గానీ, సమాజంలో గానీ మహిళలపై హింస లేదా వివక్ష జరిగితే వెంటనే స్పందించాలని పిలుపునిచ్చారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పోక్సో కేసు గురించి అందరిలో అవగాహన రావాలి అని అన్నారు మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కోరారు మహిళల




భద్రత, కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది అని అన్నారు మహిళల కోసం మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తాము" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమారి ,మహబూబాబాద్ జిల్లా సఖీ సభ్యురాలు శ్రావణి వార్డ్ కౌన్సిలర్స్ ఉమా, విజయ,డాక్టర్ స్పందన, లాయర్ ఉష, అంగన్వాడీ టీచర్లు,మున్సిపాలిటీ ఆర్పీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ .





**నార్పల, మే 27 ,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం చామలూరు గ్రామంలో బుధవారం రీసర్వే పనులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. రీసర్వే కింద చేపట్టిన గ్రౌండ్ ట్రూ థింగ్, ఇతర ప్రక్రియల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పనులను సజావుగా చేపట్టడం లేదని, సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో ఎక్కువ టీములను ఏర్పాటు చేసి వేగవంతంగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇబ్బందులు లేకుండా రీసర్వే చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి రీసర్వే ఎలా జరుగుతోంది, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చామలూరు గ్రామంలో స్వర్ణ గ్రామ సచివాలయాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలతో ఇంటరాక్ట్ అయ్యారు. బిఎల్ఓ మొబైల్ అప్లికేషన్ లో ఫ్యామిలీ మ్యాపింగ్ ఎంత శాతం పూర్తయిందని అడిగారు. ఎస్ ఐ ఆర్ గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, రిజర్వ్ డిప్యూటీ తహశీల్దార్ నిరోషా, ఎంపిడిఓ మామ తాదేవి, మండల సర్వేయర్ బ్రహ్మానందం విఆర్ఓ పెద్దన్న సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు,


## వృద్ధుడు అనుమానాస్పద మృతి.

### కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్.ఐ క్రాంతి కిరణ్



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** కల్వల గ్రామంలో వృద్ధుని అనుమానాస్పద మృతి చెందిన సంఘటన కేసముద్రం ఎస్ఐ కె. క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు ఉదయం 8:30 గంటలకు కల్వల గ్రామస్తుడైన గంట ప్రభాకర్ రెడ్డి నా/శీ రాంరెడ్డి , వయస్సు: 70 సంవత్సరాలు, కులం: రెడ్డి, తన ఇంటి నందు అనుమానాస్పదంగా చనిపోయి ఉండగా అతని ఇంటికి పని నిమిత్తం వెళ్ళిన శ్రీ రామ్ రమేష్ అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి చనిపోయి ఉండటం చూసి అతని తమ్ముడైన గంటా గోపాల్ రెడ్డి నా/శీ రామిరెడ్డి కి విషయం ఫోన్ ద్వారా చెప్పగా అతను వచ్చి చూసేసరికి మృతుడు తన ఇంట్లోని బెడ్ పైన అనుమానాస్పదంగా చనిపోయి పడి ఉన్నాడు. మృతుని తమ్ముడు అయిన గంట గోపాల్ రెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లుగా కేసంముద్రం కె. క్రాంతి కిరణ్ తెలిపారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు


తేది :27-05-2026
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టరు, మహబూబాబాద్ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా...
అయ్యా!
విషయం : మహబూబాబాద్ జిల్లా - కేసముద్రం మండలం - కోరుకొండపల్లి - గ్రామ ఊరచెరువులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తవ్వుతున్న విషయంపై ఫిర్యాదు.
పై విషయానుసారం తమరికి చేయు మనవి ఏమనగా, మేము అనగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ రైతులము.
మా గ్రామంలోని ఊరచెరువు కింద 400 ఎకరాల ఆయకట్టు కలదు. ఇట్టి చెరువు 83 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇట్టి చెరువులో గత వారం రోజుల నుంచి అక్రమంగా చెరువు మట్టిని తవ్వుతున్నారు. ఇట్టి మట్టిని ఈ ప్రాంతంలో కాకుండా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.
చెరువులో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారుల పర్యవేక్షణ లేకుండా పగలు, రాత్రి తేడా లేకుండా యంత్రాలతో కొలతలు లేకుండా మట్టిని ఇష్టారాజ్యం తవ్వుతున్నారు. చెరువులో ఏడు నుంచి ఎనిమిది అడుగుల లోతు మట్టిని తవ్వారు. ఇట్టి గుంతల్లో నీరు నిండితే మనుషులు, పశువులు పడి చనిపోయే ప్రమాదం ఉంది. అలాగే చెరువు యొక్క నీటి సామర్థ్యంలో తేడా వచ్చి, చెరువు కట్టకు కూడా ప్రమాదం పొంచి ఉంది.
ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా చెరువుమట్టిని తవ్వుతున్న వారిని వెంటనే అడ్డుకొని మా యొక్క చెరువును కాపాడాలని తమరిని వేడుకుంటున్నాము.
దీని వెంట
1. చెరువును అక్రమంగా తవ్వుతున్న ఫొటోలు జతపరుస్తున్నాము.
ఇట్లు
కోరుకొండపల్లి గ్రామ రైతులు
దీనిప్రతులను
1.శ్రీయుత ఆర్డీవో, మహబూబాబాద్ గారికి
2.శ్రీయుత తహసీల్దార్, కేసముద్రం గారికి సమర్పించనైనది.
COLLECTOR OFFICE
MAHABUBABAD DISTRICT

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్ర మండలంలోని కోరుకొండపల్లి గ్రామ రైతులు మరియు నాయకులు గ్రామంలో గల ఊర చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై బుధవారం కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు చేశారు. గత వారం రోజులుగా చెరువులోని మట్టి రాత్రి, పగలు అనకుండా జెసిబి లతో త్రవ్వుతూ డంపర్లతో, ట్రాక్టర్లతో రేయింబవళ్లు అక్రమ రవాణా జరుగుతున్నాయని ఇట్టి విషయంపై మండల అధికారులు పలుమార్లు మందలించి చెప్పినప్పటికీ యధావిధిగా అక్రమ మట్టి నిలువలు డంపులుగా ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు.చెరువులోని గుంతలు బావులుగా తలపిస్తున్నాయని చెరువు వైపు వెళ్లే పశువులకు మృత్యు వాత వాటిల్లే ప్రమాదం లేకపోలేదని ఊరి ప్రజల సైతం చెరువు వైపు వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి మట్టి తవ్వకాలపై మండల అధికారులు చోద్యం చూస్తున్నారు అని కలెక్టర్ కు ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. అధికారులు తగు చర్యలు చేపట్టినట్టయితే ఇలాంటి మట్టి దొంగలు పుట్టుక రారని వారు అన్నారు. ఇప్పటికైనా తగు ఎంక్వయిరీ చేసి ఇట్టి తవ్వకాలపై వారు చేస్తున్న అక్రమ నిల్వ లపై దాడులు చేసినట్లయితే ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉంటుందని గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధికి తోడ్పడవలసిన బాధ్యత ఉన్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పనికర కొమురయ్య, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బీరం రామ్మోహన్ రెడ్డి,బిజెపి నాయకులు మందుల సారయ్య, సిపిఐ నాయకులు దాసరి సాయిలు ,వార్డు సభ్యులు పోలేపాక రాజు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి మండలంలో గాలివాన బీభత్సానికి తీవ్ర నష్టం





**బోయిన్ పల్లి మండలం / మే 27 ,(చట్టం బ్యూరో )** బోయిన్ పల్లి మండలంలోని పలు గ్రామాలలో గాలివాన బీభత్సానికి తీవ్ర నష్టం నెలకొన్నది. దుంద్ర పల్లి గ్రామంలో పలువురు వాళ్లకు నష్టం జరిగింది అని సర్పంచ్ జంగం అంజయ్య పరిశీలించి తెలిపారు.గుర్రం అజయ్ ఇంటిపై కరెంటు పోలు విరిగిపడి ఇంటికి నష్టం వాటిల్లింది నిమ్మల శంకర్ ఎడ్లపాకపై కరెంటు స్తంభం మరియు వేప చెట్టు కూలిపడి ఎడ్లపాక మొత్తం నష్టం జరిగింది మొగుళ్ల భూదామ్మ ఇంటి వద్ద కరెంటు స్తంభం విరిగి పడ్డది ముచ్చ హనుమంత రెడ్డి పశువుల పాక గోడకూలి పైకప్పు మొత్తం కూలిపోయింది చెక్క బండి సుధాకర్ రెడ్డి ఎడ్లపాక కూలిపోయింది జంగం కళావతి ఇంటి ముందు రేకులపై చెట్టు విరిగిపడి రేకులు గాలికి లేచిపోయినవి కంటే జ్యోతి ఇంటి ముందు సాయవాను రేకులు పైకప్పు లేచిపోయినవి అని పలువురు పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో లయన్ మారగాని కృష్ణ కుమారుడు మారగాని సత్య కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, చల్లమల్ల కిరణ్ కుమార్, చింత కరుణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్, మడిపెద్ది వెంకటేష్, మారగాని శ్రీధర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేములవాడ నూతన డిఎస్పీని కలిసిన గంగపుత్ర సంఘం నాయకులు





ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 27,( చట్టం బ్యూరో) వేములవాడ సబ్ డివిజన్ డిఎస్పి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర చిత్ర పటాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడప కోటేష్ కుమార్, గంగపుత్ర సంఘం వేములవాడ ప్రధాన కార్యదర్శి కూర దేవేందర్, వేములవాడ గంగపుత్ర సంఘం నాయకులు తండ్రి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి ;



**బోయిన్ పల్లి మండలం / మే 27 ,(చట్టం బ్యూరో) :** మధ్యాహ్నం సుమారు 04:00 గంటల సమయంలో తడగొండ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పెట్టుకుని "3 కార్డ్స్" పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో ధుశీప మహేష్, శివరాత్రి పవన్, చల్లా జగన్ మరియు కుంచెం అనిల్ కుమార్ ఉన్నారు. వారి వద్ద నుండి రూ.2,170/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి ఎస్సై ఎన్. రమాకాంత్ తెలిపారు.

## దుండ్రపల్లిలో అర్ధరాత్రి గాలివాన బీభత్సం





**బోయిన్ పల్లి మండలం / మే 27,( చట్టం బ్యూరో) :** దుండ్రా పెల్లి గ్రామంలో నిన్న రాత్రి జోరు గాలి వానలతో తీవ్ర నష్టం జరిగింది.గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య పరిశీలించారు.మూడు చోట్ల కరెంటు పోల్లు విరిగి ఇండ్ల మీద మరియు పశువుల పాక మీద కూలిపోవడం జరిగింది అంతేకాకుండా చాలామందికి ఇంటి ముందు రేకులు పశువుల పాకలు రేకుల ఇండ్లు పూర్తిగా గాలికి కొట్టుకుపోయి చాలా నష్టం వాటిల్లింది చెట్లు విరిగి రోడ్లకు అడ్డం పడి తీవ్ర నష్టం జరిగింది. నష్ట పోయిన వారికి ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

### - మంత్రి పొన్నం ప్రభాకర్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 27,( చట్టం బ్యూరో) :** ముస్లిం సోదర సోదరీమణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పవిత్ర బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.త్యాగం, సేవాభావం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, మైనారిటీ సోదరుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ బక్రీద్ పర్వదినం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నింపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్‌ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కొరడా ఝళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

## కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

### మాజీ సిఎం పినరయ్ నివాసాలపై ఇడి దాడులు

తిరువనంతపురం,మే27 : కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ.1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018-2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి.వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున ఈడీ అధికారులు తిరువనంతపురం లోని పినరయి విజయన్ అద్దె నివాసం, కన్నూర్‌లోని ఆయన కుటుంబ నివాసం, కోజికోడ్‌లోని మాజీ పర్యాటక శాఖ మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ నివాసంతో సహా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అధికారులతో, కట్టుదిట్టమైన గోప్యత మధ్య ఈ సోదాలు మొదలయ్యాయి.

## ఎబోలాకు రష్యన్ వ్యాక్సిన్

మాస్కో,మే27 : ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలాకు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా లోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు ఎక్స్‌లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు కొత్త ఎబోలా స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

### మిత్రపక్షాలతో సఖ్యతతో మెలగాలి మహానాడులో చంద్రబాబు పిలుపు

అమరావతి,మే27: స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని తెదేపా అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రధానమని స్పష్టంచేశారు. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని చంద్రబాబు హితవు పలికారు. మిత్ర పక్షాలతో సఖ్యతతో, సమన్వయంతో ముందుకు వెళ్దామని దిశానిర్దేశరచేశారు. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదామన్నారు. స్పెషల్ రివిజన్‌లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం బలం బలగం కేడర్ అన్న చంద్రబాబు.. ఏదైనా పార్టీ ఫస్ట్, కేడరే ముందని తెలిపారు. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారని గుర్తుచేశారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానమని తెలిపారు. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేతగా.. పార్టీ కుటుంబసభ్యులైన కార్యకర్తల ఎంపవర్‌మెంట్ కోసం నిరంతరం పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇడి దాడులపై భగ్గుమన్న సిపిఎం

- కేరళలో పలు చోట్ల ఆందోళనలు
- బిజెపితో కాంగ్రెస్ చేతులు కలిపిందన్న నేతలు



**తిరువనంతపురం,మే27 :** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) పొలిట్ బ్యూరో సభ్యుడు, కేరళం శాసనసభ ప్రతిపక్ష నాయకుడైన పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులను సిపిఎం ఖండించింది. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఏజెన్సీలను నిరంతరం ఉపయోగించడంలో ఇది ఒక భాగమని సిపిఎం అభివర్ణించింది. సిపిఎం, ఇతర ప్రతిపక్ష శక్తులపై జరుగుతున్న విస్తృత రాజకీయ వేధింపులు, వ్యక్తిత్వ హననంలో ఈ దాడులు ఒక భాగమని సిపిఎం పేర్కొంది. ఈ చర్య కేరళ వ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారితీసింది. పలు జిల్లాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడిని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ ఖండించారు. ఒక ప్రముఖ ప్రతిపక్ష నాయకుడిపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులో 'ఇలాంటి చర్యలు పినరయి విజయన్‌ను గానీ, సిపిఎంను గానీ భయపెట్టలేవని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో యూడీఎఫ్ ప్రభుత్వానికి కూడా ప్రమేయం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ÷ఖనియర్ నాయకుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై ఈడీ జరిపిన దాడిని రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి, లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర సంస్థలను పద్ధతి ప్రకారం దుర్వినియోగం చేయడానికి ఇది మరో ఉదాహరణ. ఇటువంటి కక్షపూరిత చర్యలు నిరంకుశ మనస్తత్వాన్ని బయటపెడతాయి. ఈ అప్రజాస్వామిక ఎత్తుగడలకు పినరయి, సిపిఎం బెదరబోవు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ప్రజల మద్దతుతో సిపిఎం దృఢంగా పోరాడుతుంది. అరవింద్ కేజ్రీవాల్ విషయంలో చేసినట్లే, ఆయనను లక్ష్యంగా చేసుకోవడానికి కాంగ్రెస్ నాయకత్వం ఈడీని చురుకుగా ప్రోత్సహించిందన్నది స్పష్టం' అని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర సంస్థలను ఉపయోగించుకోవడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపిందని సిపిఎం పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా మార్చే ప్రయత్నాన్ని కేరళ ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఈ చర్యను ప్రతిఘటించాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ, కేరళ వ్యాప్తంగా ప్రజలను సమీకరించి, ప్రజాస్వామ్య నిరసనలు, సామూహిక కార్యాచరణ ద్వారా ఈ రాజకీయ దాడులను ఎదుర్కొం టామని సిపిఎం పేర్కొంది. ఈడీ నిర్వహిస్తున్న సోదాలకు వ్యతిరేకంగా కేరళతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని ఆగ్రహిస్తూ పార్టీ శ్రేణులు, ప్రజలు వీధుల్లోకి వచ్చారు. కన్నూర్‌లోని పినరయి విజయన్ కుటుంబ నివాసం, తిరువనంతపురంలోని బేకరీ జంక్షన్‌లో ఉన్న ఆయన అ÷–దదె ఇంటి ముందు సిపిఎం నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై కూర్చొని నిరసన చేపట్టారు. తిరువనంతపురంలో జరిగిన ఆందోళనలో సిపిఎం కేరళం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిదన్, వి.శివన్‌కుట్టి, జాన్ బ్రిట్టాస్, వి. జాయ్, అనవూర్ నాగప్పన్, వి.కె. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. కన్నూర్‌లో జరిగిన నిరసనలో ఎం.వి. జయరాజన్, పి. జయరాజన్, కె.కె. రాజేష్, కె.కె. శైలజ తదితరులు పాల్గొన్నారు. కోజికోడ్ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ మాట్లాడుతూ? ఈడీ సోదాలు పార్టీపై, పినరయి విజయన్‌పై జరిగిన 'హేయమైన రాజకీయ దాడి'గా పేర్కొన్నారు. ఈ చర్యల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ మాట్లాడుతూ, పినరయి విజయన్‌కు ఎక్సాలాజిక్ వ్యవహారంతో ప్రత్యక్ష సంబంధం లేదని కోర్టులు ఇప్పటికే పేర్కొన్నప్పటికీ, రాజకీయ వేధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్



**హైదరాబాద్,మే27:** భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబూనగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

# వేటకొడవళ్ల నుంచి గొడ్డళ్ల వరకు వైసిపి ప్రస్థానం

- ఐటి నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం
- బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్
- మహానాడులో చంద్రాబు ఉద్వేగ ప్రసంగం



**అమరావతి,మే27 :** మహానాడు వేదికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. 'వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం... ఐటీ నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అంటూ వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లు రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులే 'క్రూయల్ మెంటాలిటీ'కి ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ క్లీన్ చేశామని... డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఆస్తుల భద్రత కోసం ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్ కోడ్‌తో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ పరిణామాలు కూడా రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఇరాన్‌లో యుద్ధం జరిగిందని... ఏపీలో గ్యాస్ సమస్య వచ్చిందని ప్రస్తావించారు. ఆక్వా, అరటికి రేట్లు పడిపోయాయని చెప్పారు. సంక్షేమాన్ని అవకాశంగా మార్చి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నామని వివరించారు. యువతకు కావాల్సింది గొడ్డలి వేటు కాదని... ఉద్యోగాలని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ముసుగులో 'గొడ్డలి పార్టీ' వచ్చిందని విమర్శించారు. 'ఐటీ నుంచి క్వాంటంకు మారడం మన నినాదం' అంటూ టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపైనే తమ దృష్టి అని తెలిపారు. పార్టీ కేడర్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులకు సూచించారు. కేడర్‌ను గౌరవంగా చూసుకోవాలని... ఏ నాయకుడైనా కేడర్‌ను ఇగ్నోర్ చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఉండే ప్రతి కార్యకర్త నాయకుడే... తయారు చేయాల్సింది అనుచరులను కాదు, నాయకులను అంటూ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి సంజీవని ఇచ్చాం... మైహెల్త్ యాప్ తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆరోగ్యాన్ని పార్టీ మానిటర్ చేస్తుందని అన్నారు. పార్టీ అధినేతగా కార్యకర్తల కుటుంబ సభ్యుల సర్వతోముఖాభివృద్ధికి కూడా తనదే బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 'నాయకులను గౌరవిస్తాం... కానీ మీ పరిధిలో గెలవకపోతే మీకో దండం పెడతాం' అంటూ హెచ్చరించారు. మిత్రపక్షాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. 'ఇగోలకు పోవద్దు... అహంకారం తగదు. మన కార్యకర్తకు ఇచ్చే గౌరవమే మనకు శ్రీరామరక్ష' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కల్లాల వద్ద దైన్యంగా రైతులు

**పంటల కొనుగోలు లేక దీనావస్థ**
**వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి**
**బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి**
**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు**

**హైదరాబాద్,మే27 :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓ÷ూఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన వర్చువల్ మహానాడు

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 27 చట్టం ప్రతినిధి. :** ప్రతి సంవత్సరం ఒక్కొక్క జిల్లాలో అటహాసంగా ప్రారంభమై రకరకాల కార్యక్రమాలతో విందు వినోదాలతో ఆశాంతం కార్యకర్తలను నాయకులను సంతృప్తి పరిచే మహానాడు నాయకుల తీర్మానాలు వాగ్దానాలతో ముందుకు సాగుతూ ఉండేది .ఈసారి మోడీ గారి పొదుపు మంత్రాన్ని పాటించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు చేసి మండలానికి రెండు క్లస్టర్లు చొప్పున ఏర్పాటు చేసి ఎల్ఈడి స్క్రీన్ లపై వర్చువల్ గా మహానాడు నిర్వహించమని ఆదేశించారు. ఒక్కొక్క వర్చువల్ కేంద్రాల్లో సుమారు 500 మంది కార్యకర్తలు వచ్చినా రాష్ట్ర మొత్తం మీద లక్షలాదిమంది వర్చువల్ గా ఈ



కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యకర్తలు నాయకులు అందరూ ప్రశాంతంగా ఆహుతుల ప్రసంగాలను విని ఆస్వాదించారు. ఆగిరిపల్లిలో పొన్నం కన్వెన్షన్ లో సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలతో మీటింగ్ హాలు కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమానికి రథసారదులుగా ఆగిరిపల్లి తెలుగుదేశం మండలాధ్యక్షుడు నక్కనబోయిన వేణు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు పమర్తి నరసయ్య ,మాదల సత్య కుమార్, మాదల శివరాంప్రసాద్ ,మదుపల్లి గోపాలకృష్ణ కుమార్, చిట్టినేని శివరామకృష్ణ ,నల్లజాల హరిబాబు ,చవటపల్లి విక్టర్ పాల్గొన్నారు . ఈ వర్చువల్ కార్యక్రమం జరిగిన 175 నియోజకవర్గాలలో నూజివీడు మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి గారి కార్యాలయం నుండి సమాచారం అందింది .అలాగే ఆగిరిపల్లి మండలంలోని రెండవ క్లస్టర్ ఈదర గ్రామంలో కూడా ఇదే కార్యక్రమం ఘనంగా జరిగిందని ఈదర గ్రామ సర్పంచ్ ఏసు పాదం తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం





- జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 27 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదినానా రక్త దానం చేసిన దాతలలో 239 మందికి రూ. 3 లక్షల బీమా మంజూరు, నార్పల సత్యనారాయణ రెడ్డి

**నార్పల: మే 27,(చట్టం) న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మన నార్పలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ఒక ముఖ్యమైన సమాచారం. మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ గారి సమక్షంలో, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు నార్పల సత్యనారాయణ రెడ్డి గారి



ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారిలో మొదటి విడతగా 239 మందికి రూ. 3 లక్షల విలువైన బీమా మంజూరైనది. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ 2025 డిశంబర్ 21 న మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా మన నార్పల లో దాదాపు 750 మందికి పైగా రక్త దానం చేశారు. వారిలో మొదటి విడతగా 239 మందికి రూ.3 లక్షలు భీమా మంజూరు అయినది. రక్తదానం చేసిన మిగిలిన వారికి కూడా తొందర్లోనే భీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు.

## త్యాగానికి ప్రతీక.. బక్రీద్

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి**



**నార్పల మే 27, (చట్టం) న్యూస్ :** బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి గారు గురువారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అనంత తెలిపారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొంటూ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కోర్సులు






**కొడిమ్యాల, మే 27(చట్టం) :** జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువత స్మాల్ డెవలప్మెంట్ ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ(ఏటీసీ/ఐటిఐ)ఉపాధి కోర్సులను ఉపయోగించుకొని అభివృద్ధి బాటలో ముందుండాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సురేందర్ అన్నారు. ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో ఈ కోర్సులను ప్రారంభించిందని అన్నారు. పదో తరగతి పాసైన వారు ఈ నెల 25 నుండి జూన్ 8 వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐ.కె పి.వివో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**బోయిన్ పల్లి లో కొనసాగుతున్న నిరవధిక సమ్మె**



**బోయిన్ పల్లి మండలం / మే 27,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండల కేంద్రంలో ఐకెపి వివో ల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా మహిళా సంఘం వివో లు మాట్లాడుతూ కనీస వేతనం 20000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన వివో లకు పదోన్నతి కల్పించాలి,58 జీవో ను సవరించాలి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా నిరంతరం నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మణెమ్మ, కనక మహా లక్ష్మీ,మంజుల ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ నోటిఫికేషన్‌లు విడుదల చేయాలి

**బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 27 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలి అని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్ లు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తక్షణమే జాబ్ నోటిఫికేషన్లను విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు మెట్టు రాకేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు టిడిపి పెద్దపీట

**పార్టీ పరంగా 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం**
**తీర్మానం ప్రతిపాదించిన వర్కింగ్ ప్రసిడెంట్ లోకేశ్**

అమరావతి,మే27 : మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

## ఐఎంఎస్ భవన పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 27 ,(చట్టం బ్యూరో) :** జిల్లా ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులు పరిశీలించి.. ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భవన పనులను వచ్చే నెల జూన్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మహేష్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

## వరద వెల్లిలో ఈత వనం దగ్ధం

ఈత వనాన్ని సందర్శించిన గౌడ సంఘం నాయకులు





; బోయిన్ పల్లి మండలం / మే 27,( చట్టం బ్యూరో) బోయిన్ పల్లి మండలం లోని వరద వెల్లి గ్రామం లో ఈత వనం దగ్ధం అయి గౌడ సోదరులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. దగ్ధంమైన ఈతవనాన్ని గౌడ సంఘం నాయకులు స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ పరిశీలించి గౌడ సోదరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నాగయ్య బుర్ర తిరుపతి బుర్ర వైకుంఠం కైరా నాగరాజు వార్డు సభ్యులకు రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జెడ్పి చైర్పర్సన్ వసంత**



**రాయికల్ మే 27 చట్టం :** మండలం లోని రామాజీపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం తో ఘనంగా ముగిశాయి. చివరి రోజున మల్లన్న నాగవెల్లి,అగ్ని గుండాల ప్రవేశం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శివసత్తులు, భక్తులు అగ్ని గుండాల గుండా దాటి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగవెల్లి పట్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంనకు హాజరైనా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల మల్లారెడ్డి యాదవ్, వేల్పుల చిన్న నర్సయ్య,సభ్యులు గోనె విష్ణు, మర్రి తిరుపతి, గంగారెడ్డి, బుచన్న, కమలాకర్, రాజు,వేణు,రాజం,లింగన్న, మల్లేశం,మహేష్,నరేందర్, సంఘ మోహన్,వివిధ గ్రామాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చట్టం సాహితీ లోకం
95814 19999

## తెలుసు కోవడం ..అంటే

( The Art of Knowing is Knowing What To Ignore)

తెలుసు కోవడం అంటే..ఏది
తెలుసుకోవడమో దాన్ని తెలుసుకోవడం.
ఏది ఎంత మాత్రం అవసరమో
అంతే తెలుసుకోవడం ఉత్తమం.

అనుదినం..మనం ఎన్నో విషయాలను
సంఘటనలను చూస్తూ ఉంటాం.
వాటిని గురించి పూర్తిగా తెలుసుకోవడం
అనవసరం. అవసరమైన మేరకు
మాత్రమే.. తెలుసుకోవడం మంచిది.

లోకం లో అనుక్షణం.. వేలాది
సంఘటనలు చోటు చేసుకొంటుంటాయి.
లోతుగా..వాటిని సమగ్రంగా
తెలుసు కోవడం వ్యర్థం.

కావలసినంత మేరకు జ్ఞాన సముపార్జన
చేసుకోవడం.. మంచి లక్షణం.

లోక మంతా తెలుసుకోవాలను కోవడం
బుద్ధి హీనుల గుణం, నైజం.

సర్వంతెలుసుకోవాలను కోవడం ,
నేర్చుసుకోవాలను కోవడం..
వివేక వంతుల లక్షణం కాదు.

జీవిత గమనానికి, సాపల్యానికి
అవసరం.. మేరకు జ్ఞాన సముపార్జన
చేయడం.. ఉత్తమ మానవుల
సర్వోత్తమ గుణం , సద్గుణం.. !

విజయకుమార్ గడియా
బెంగుళూరు.



చట్టం సాహితీ లోకం
95814 19999

## హనుమాన్ చాలీసా ఆధ్యాత్మిక ప్రతీక



హనూమాను చాలీసా
విజ్ఞాన శాస్త్రమురా
మనసొత్తిడిని త్రుంచు
ఏకాగ్రత పెంచురా

భయానికి కేంద్రము
అమిగ్దాల శాంతము
భూతపిశాచాల్ రావని
చదువ భయముడుగు
వాయుసుతు బలందల్ప
డోపమైను విడుదలగు
కాయాన ఆత్మవిశ్వా
సోన్నతినిడు రామదూత

హనుమాను హూంకృతి
జగతి సహజ ఫ్రీక్వెన్సీ
ఛాతీపై కరముంచి
చాలీసా చదివినంత
శబ్దతరంగాలు హృదయ
చక్రాన్ని శుద్ధిజేయు
రక్తోద్ధతి నియంత్రించు
పరిశోధన తేల్చెను

శ్వాసకోశ సంచుల
సామర్థ్యం పెంచును
శ్వాసపీల్చుకొన
ప్రాణాయామంతో సమం
ప్రాణశక్తి చేతనతో
ప్రాణవాయువు ప్రసరణ
వికటసూక్ష్మ రూపధారి
క్వాంటం వేవ్ ద్వంద్వత

అష్టసిద్ధి నవనిధులని
నమ్మి హనుమాన్ గొలువ
స్పష్టమైన జగత్ ధనాత్మక

శక్తుల ప్రచోదనం
రామేష్టుడు నిరూపించె
భువిభానుల దూరం
రోగనిరోధక వ్యవస్థ
బలమౌ నమ్మకముంచ


నావెన్క హనుమంతుడు
నేను బలవంతుడనన
నకారాత్మకాలోచన
సకారాత్మతో సమయును
ప్రతిదినము ఏడుసార్లు
నలబై రోజులు జదివిన
మీహృదయం ఆలోచన
జీవితమే మారును

ప్రయోగాల శాలరా
హనూమాను చాలీసా
పరమార్థం శాస్త్రాంత
మాధ్యాత్మిక ప్రచోదనం
జయహనుమా నాంజనేయ
సీతాశోకాంతకా
లయమొనర్చు సంకటాల
రోగ పీడాంతకా

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

చట్టం సాహితీ లోకం
95814 19999

## అతడే అతడే అంతరాత్ముడు



అన్ని ఎరిగిన వాడు
నన్నే ఎరిగిన వాడు
లోకాలను ఏలే సాక్షి వాడని
నన్ను నేనే మరచితిని!

సృష్టికర్తై వికసిస్తాడని
స్థితికర్తై విరబూస్తాడని
లయకర్తై వడలిపోతాడని
నన్ను నేనే మరచితిని!

వేల రూపాల వాడని
విబులన్నీ కలిగిన కళలన్నీ వాడివని
వేషదారుడైన సూత్రధారుడని
నన్ను నేనే మరచితివి!

సత్యమే తల్లిలా
ధర్మమే తండ్రిలా
గుణగణాలన్నిటికీ గణాలే వాడని
నన్ను నేనే మరచితిని!

ప్రియమైన వాడని
మానవ మాధవ సంవాదం వాడని
జీవిత గాధలు రాశాడని
నన్ను నేనే మరచితిని!

శిలా తానే శిల్పం తానే
ఉచ్ఛ్వాస నిచ్వాస ఊపిరి తానే
తోలు గూడులోన జీవుడే తానని
నన్ను నేనే మరచితిని!

చల్లా సత్యవతి
(కరాలపాడు గ్రామం)

చట్టం సాహితీ లోకం
95814 19999

## ప్రకృతి చెప్పే సమానత్వం



ఓ మనిషీ...
ఈ విషయం నీకు తెలుసా

కులం, మతం వర్ణం అనే వివక్షలు లేకుండా
జాతి--వర్గ భేదాలు చూపకుండా
అందరినీ సమానంగా చూసేది ఈ భూమి ఒక్కటే

ఎవరు ఏ విత్తనం వేసినా
తేడా చూపకుండా పంటను పండిస్తుంది
ఆ పంటతోనే మనిషికి జీవశక్తిని అందిస్తుంది

ఎవడు చనిపోయినా
తన ఒడిలో ప్రేమగా ఆప్యాయంగా చేర్చుకుంటుంది
అదే భూమి గొప్పదనం

దానిపై విహరించే గాలి
అందరికీ సమానంగా శ్వాసను ఇస్తుంది
ఆగిపోయిన శ్వాసను కూడా
మలినం కాకుండా తనలో కలుపుకుంటుంది

తనపై నిలిచే మేఘాలు
వర్షపు చినుకులై కురిసి
అందరికీ అమృతసమానమైన జీవబలాన్ని అందిస్తాయి

మరోవైపు
తనలో దాగి ఉన్న అగ్గికణాలు
ధనవంతుడా పేదవాడా అనే తేడా లేకుండా
ఎవరు ముట్టుకున్నా ఒకే విధంగా కాలుస్తాయి

ఇంతటి ప్రకృతి సత్యాలు తెలిసినా
నీవెందుకు ఆడంబరంగా అహంకారంగా జీవించాలి

అందరితో హాయిగా కూలాసాగా
స్నేహంగా సాఫీగా జీవిస్తూ
ముందుకు సాగిపో

రచన....సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్
చురకశ్రీ కావలి నెల్లూరు జిల్లా

చట్టం సాహితీ లోకం
95814 19999

## హృదయ స్పందన



పల్లవి
నా హృదయాన కొలువైన దేవతా,
నా హృదయమంతా నిండావే.
నా హృదయ స్పందన నీవే కదా,
నువ్వు లేని నేను లేనేలేను.

చరణం 1
మదిలో గుసగుసలు రేగే వేళ,
మధుర క్షణాల జ్ఞాపకాల తుఫాను లేచెను.
నిను తలచిన క్షణాన మనసు జివ్వున లాగుతుందే,
తీయని బాధలో మూలుగుతూ ఊపిరిలో నిట్టూర్చెను.

పల్లవి
నా హృదయాన కొలువైన దేవతా,
నా హృదయమంతా నిండావే.

చరణం 2
అణువు అణువునా అంతా నీవేనని తెలిసెను,
నీ ఊసే ఊపిరై, నీ ధ్యాసే లోకమై నిలిచెను.
నా ప్రతి క్షణంలో నీ జ్ఞాపకాలే,
నీ జ్ఞాపకాల దొంతరే నా జీవన వేదమాయెను.

పల్లవి
నా హృదయ స్పందన నీవే కదా,
నువ్వు లేని నేను లేనేలేను.

చరణం 3
రేయంతా నీ కలలే కాపలా,
పగలంతా నీ తలపులే సందడి.
మనసు పొరల్లో చెరగని గాయమైనా,
ఆ గాయాన నిలిచిన రూపం నీదే.
కన్నీరైనా కావ్యమై, వేదనైనా రాగమై,
నా హృదయ కోవెలలో దేవతవు నీవే.


పల్లవి
నా హృదయాన కొలువైన దేవతా,
నా హృదయమంతా నిండావే.
నా హృదయ స్పందన నీవే కదా.

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544

చట్టం సాహితీ లోకం
95814 19999

**మాస్టర్ నరసింహారావు గారు**

## నరులలో సింహం లాంటివారు మా మాస్టర్



ఉన్నత చదువులు చదివి
ఉపాధ్యాయునిగా పనిచేస్తూ

మకుటం లేని మహారాజులా
వెలుగొంది వ్యక్తి, వారో శక్తి

వారి మాటలలో మాధుర్యత
పలకరింపులు పులకరింపు

మంచికి మారుపేరు వారు
మానవత్వానికి మరో పేరు

సహృదయత గలవారు
చక్కని రూపు గలవారు

ఉపాధ్యాయ వృత్తికి
వన్నెతెచ్చిన వ్యక్తి
శ్రీ నరసింహారావు గారు

నీతి నిజాయితీ గలవాడు
నిష్కల్మష హృదయులు

ప్రేమతత్వం వారిలో మెండు
మానవత్వం వారిలో మెండు

చట్టాలను గౌరవిస్తారు
చట్టపరిధిలోవారు నడుస్తారు

దేశమాతకుజేజేలు అంటారు
భరతమాతముద్దుబిడ్డ

సర్వ మానవ సమానత్వం
నేనుకోరుకుంటాను అంటారు

భారతదేశం నా దేశమంటారు
కుల కంపు పోవాలంటారు

దేశాన్ని ప్రేమిద్దాం
దేశ రక్షణకు చేయూతనిద్దాం

స్త్రీలను గౌరవిద్దాం అంటారు
జన్మనిచ్చిన గౌరవించండి
అంటారునరసింహారావు గారు

వారి ఆశయాలను కొనియాడుచు రాసిన కవిత

అందుకోండి మా అభినందనల కవిత

రచన సొపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
సాహితీ రత్న,
తెలుగు తేజం నంది అవార్డుల గ్రహీత

చట్టం సాహితీ లోకం
95814 19999



## కళ తప్పిన పల్లెటూళ్ళు

పల్లెటూళ్ళు దేశానికి పట్టు కొమ్మలు, ప్రశాంతతకు నిలయాలు
ప్రకృతి సహజత్వాన్ని కోల్పోకుండా, కృత్రిమత్వానికి దూరంగా ఉంటాయి
పల్లెటూళ్లలో పశు సంపదే ప్రధానం
పచ్చని పంట పొలాలే ఆకర్షణ
కలకలలాడే పల్లెటూళ్ళు కళలకు, కళాకారులకు నిలయాలు

ఆనందమందించే గలగలాడే సెలయేళ్ళు
కిలకిలారావాలు చేసే పక్షుల గుంపులు
నాగలి పట్టి, పొలాలు దున్నుతూ కనబడే కాడెద్దు
పంచ కట్లతో పొలాలు దున్నుతూ కనబడే రైతన్నలు
పండగల్లో సందడులు చేస్తూ, కాళ్ల గజ్జలతో ముగ్గులు వేస్తూ, ముగ్గులో దింపే ముదితల అందాలు
హరిదాసుల కీర్తనలు, పిల్లల గాలిపటాల ఆటలు
ఇలా ఇలా..ఎన్నెన్నో సందడులతో, సరదాలతో కళకళలాడేవి పల్లెటూళ్ళు

ప్రపంచీకరణం పేరుతో పల్లెటూళ్ళు కళ తప్పి కలవరపెడుతుండే
ఏతాముతో నీళ్ళు తోడి పొలాలకు నీళ్ళు పెట్టే చోట మోటార్లతో నీరు తోడడం
నాగళ్లకు, జోడెడ్లకు బదులు ట్రాక్టర్లతో పొలాలు దున్నడం
మట్టి రోడ్లు, పొలాల స్థానాల్లో కాంక్రీట్ రోడ్లు దర్శనమీయడం
గుడిసెలకు బదులు మెడలు, మిద్దెలు రావడం
పక్కపక్కనే ఉన్నా పలకరింపులు లేకపోవడం
పచ్చని చెట్లు మాయమై, వాతావరణం కలుషితమై ఆరోగ్య సమస్యలు రావడం
సకాలంలో వర్షాలు పడక, భూతాపం పెరిగి, త్రాగు నీటికి కరువు వచ్చి, ప్రజలు ఇబ్బంది పాలవడం
ప్రశాంత వాతావరణం పూర్తిగా మాయమవడం
ఇది నేటి కళతప్పిన పల్లెటూళ్ళ పరిస్థితి

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



చట్టం సాహితీ లోకం
95814 19999

## రాస్తే...



కలాలు
హలాలను తలపించాలి,
కాగితాలు
కర్షకులను స్మరింపజేయాలి॥

అక్షరాలు
అర్థవంతంగా ఉండాలి,
పదములు
ప్రబోధాత్మకంగా ఉండాలి॥

పువ్వులు
పూయించేలా ఉండాలి,
పరిమళాలు
ప్రసరించేలా ఉండాలి॥

వెలుగులు
వెదజిమ్మేలా ఉండాలి,
చీకట్లు
చెదరగొట్టేలా ఉండాలి॥

అందాలు
అగుపించేలా ఉండాలి,
ఆనందాలు
అందించేలా ఉండాలి॥

వంటలు
వడ్డించినట్లుగా ఉండాలి,
కడుపులు
కుతికలదాకా నింపేలాగుండాలి॥


రసాలు
కార్పించేలా ఉండాలి,
దప్పిక
తీర్చేసేలా ఉండాలి॥

మిఠాయీలు
మెక్కించేలా ఉండాలి,
సంతసాలు
సమకూర్చేలా ఉండాలి॥

తలలను
తటాలున తట్టేలాగుండాలి,
మదులను
మెత్తగా ముట్టేలాగుండాలి॥

రాతలు
రసాత్మకంగా ఉండాలి,
కైతలు
కవితాత్మకంగా ఉండాలి॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం






## మంచె :



జొన్నసజ్జమొక్కజొన్న
కందిచేలనరించే
పిట్ట,కోతి,గొడ్ల
ఆగడాలనరికత్తెందుకు
"మంచె ",
నా గుండె బాధకు
అంచు
ఒక మంచె,
చెడ్డ చేనుకు
రెండే మంచెలు,
విరిగిన మనసుకు
మంచె మంచిది,
ఇంటినోదిలి
మంచెనేక్కిన
రైతు
ధీరుడై
నిలుచున్నాడు
చూడు...
ఇంటి బాధ
మంచె పై
మరిచిపోయాడు,
మనిషి మంచోడే
మనసే
మంచె పై
పొర్లాడింది
"మంచె "
ఒక్క మనిషి
మనసును
మోస్తుంది,
కానీ
మరో మనిషి
మనసును
పైకి రానివ్వదు,
మంచె చిన్నదే
కానీ
గుణమెంతో
పారదర్శకం,
మంచె చూపు
ముందు చూపు,
"మంచె "చేనుకు
కావలి కాచిన,
మంచె రైతును
తన యదరంపై
మోసిన,
"మంచె విసుకదు ",
మంచె
తానంటుకున్న
చెట్టును సైతం,
తనను
మోసే
వెదురుకర్రల్నీ
సహితం,
నొప్పించ
రైతును మోస్తు
భరిస్తుంది,
చెను మధ్యలోన్న,
చెనుచివ్రలున్న,
చెరువు గట్టు
మీదున్న,
"పిట్ట మనసెరిగి
పిట్ట పొట్టాకలేరిగి
నేను లేని
చేనుకెళ్ళమని
గోల్లునా శబ్దం
చేసే...
రైతునూపుతూ
నాపుతుంది "
పిట్టనుకొన్ని
గింజలు
ఆరగించమంది,
"మంచె "
బాధలోనున్న
రైతుకు
మంచె పైకి
స్వాగతమిచ్చి
స్వచ్ఛమైన గాలి
వెలుగును అనుభవిస్తూ
ఇంటి కష్టాలను
మర్చిపోమంది,
మంచె
ఏది దాచదు
మనసు
మంచెపైకెళ్తే
ప్రపంచం
మనసులోకి
వస్తుంది,
అయినా
మంచె
చేనునే
వంచించలేదు...
ఇక మనిషినెలా
మోసం చేస్తుంది,
"మంచె "
చేనుకు
మంచి
కాపలాదారై,
రైతు
మనసును
మెప్పించి
ఇంటికెళ్ళి,
ఇంటిల్లపాదిని
సంతోషపెట్టమంది
నీ కష్టాల కన్నీళ్లు
నాపై వదలి
ఇంటికేళ్ళమంది,
అందుకేనేమో!
"మంచె "
నా మనసుకు
ఆనందవేదికైంది
" నా పంటచేనుకు
రక్షణ
వేదికైంది..
నా కుటుంబానికై
సకల పంటలు
సంరక్షించిన...
"మంచె "
నాహృదయవేదికై
కవిత రూపు
దాల్చింది,
" నేడు లేదు
"మంచె "
ద్రోన్లదే ప్రపంచమంతా,
భవిష్యత్ తరాలు
"మంచె" అంటే
"మంచం" అని
పోరబడేరు
కాబోలు....,
మంచె పైకి
నేనెక్కిన
అనుభూతిలో....

డాక్టర్,కందుల సుధాకర్,
తెలంగాణ కేసరి,
సోషల్ రిఫార్మర్,
సేవారత్న,
స్వర్ణ నంది
అవార్డు గ్రహీత,
మానవ విలువల
సందేశకుడు,
ఖమ్మం జిల్లా, 939070832

## సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.








# ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను

## పెద్ది మూవీపై జగపతిబాబు




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.




# పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే




విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది. ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

## కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే




కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.

## మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది




బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రాసద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు. మా మూలాలతో, మనుషులతో అనుబంధం కొనసాగాలని ఇక్కడే ఓ అందమైన ఇల్లు కూడా నిర్మించుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం ఎంత అందమైనవో నాకు నేర్పిన ఊరు ఇదే.




# వరల్డ్ రికార్డులు బద్దలు కొట్టిన రన్ మెషీన్

ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్ తో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ కేవలం 25 బంతుల్లోనే 1 సిక్స్, 5 ఫోర్ల సహాయంతో 43 పరుగులు సాధించాడు. ఈ ఇన్నింగ్స్ తో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో 600 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఐపీఎల్ హిస్టరీలోనే వరుసగా నాలుగు సీజన్లలో 600 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్‌గా కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ పై 500 పరుగుల మార్కును దాటడం ద్వారా, ఐపీఎల్ లో ఎనిమిది వేర్వేరు జట్లపై 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఫస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన 15 ఇన్నింగ్స్ లో కోహ్లీ 50.00 యావరేజ్, 164.38 అద్భుతమైన స్ట్రైక్ రేట్ తో 600 పరుగులు చేశాడు. ఆయన ఐపీఎల్ కెరీర్ లో ఒక సీజన్ లో నమోదైన బెస్ట్ స్ట్రైక్ రేట్ ఇదే కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా బెస్ట్ స్కోరు 105లి పరుగులుగా ఉంది. 2022 సీజన్ లో కేవలం 341 పరుగులకే పరిమితమై ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డ కోహ్లీ, ఆ తర్వాత టీ20 క్రికెటర్ గా తనను తాను రీఇన్వెంట్ చేసుకున్న తీరు అసాధారణం. వయసు పెరుగుతున్నా, అంతర్జాతీయ టి20ల నుండి రిటైర్ అయినా ఐపీఎల్ లో ఆయన గ్రాఫ్ ఏమాత్రం తగ్గలేదు.కోహ్లీ కంబ్యాక్ జర్నీ 2023 సీజన్ లో 639 పరుగులతో గ్రాండ్‌గా స్టార్ట్ అయింది. ఆ ఏడాది రెండు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలతో టోర్నమెంట్‌లో ఫోర్త్ హైయెస్ట్ రన్ గెట్టర్‌గా నిలిచాడు. ఆ తర్వాత సీజన్ లో స్పిన్నర్లపై తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఏకంగా 741 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ సీజన్ లో 38 సిక్సర్లు బాదడం విశేషం. ఇక గత సీజన్ లో ఆర్సీబీ టైటిల్ విన్నర్ గా నిలవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. కఠినమైన కండిషన్స్ లో అడాప్టబిలిటీ చూపిస్తూ 15 ఇన్నింగ్స్ లో 8 హాఫ్ సెంచరీలతో 657 పరుగులు చేసి టీమ్ ను ముందుండి నడిపించాడు. ఈ ప్రతిష్టాత్మక క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి.



# వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్లోకి ఆర్సీబీ..

డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అద్భుతం చేసింది. ఈ సీజన్ లో తొలిసారి ప్లే ఆఫ్స్ కు చేరిన జట్టుగా నిలిచిన ఆర్సీబీ.. తన రికార్డును నిలబెట్టుకుంటూ, ఫైనల్లోకి కూడా ప్రవేశించింది. ధర్మశాలలో మంగళవారం జరిగిన క్వాలిఫయర్ -1లో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ పై 92 పరుగులతో ఘన విజయం సాధించి, వరుసగా రెండోసారి ఫైనల్లోకి ప్రవేశించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం చేజింగ్ లో 19.3 ఓవర్లలో గుజరాత్ కేవలం 162 పరుగులకే ఆలౌటైంది. ఫినిషర్ రాహుల్ తెవాటియా సూపర్బ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 68, 8 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఒంటరి పోరాటం చేశాడు



బౌలర్లలో జేకబ్ డఫీ మూడు వికెట్లతో రాణించాడు. ఈ విజయంతో ఆర్సీబీ ఫైనల్ కు వెళ్లగా, జీటీ, క్వాలిఫయర్ 2కి పడిపోయింది. బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ విజేతతో జీటీ తలపడుతుంది. ఇందులో గెలిచిన జట్టుతో ఫైనల్లో ఆర్సీబీ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన గుజరాత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. మూడు ఫోర్లు కొట్టి జోరు చూపించిన, ఆరెంజ్ క్యాప్ హోల్డర్, ఓపెనర్ సాయి సుదర్శన్ (14) ఆరంభంలోనే హిట్ వికెట్ గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులో అసౌకర్యంగా కదిలిన కెప్టెన్ శుభమాన్ గిల్ (2)ను భువనేశ్వర్ కుమార్ బౌల్డ్ చేశాడు. ఈ దశలో జోస్ బట్లర్ (11 బంతుల్లో 29, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఎదురుదాడికి దిగడంతో జీటీ స్కోరు బోర్డు కాస్త పరుగులెత్తింది. తను రెండు కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. అయితే కాసేపటికే తనను జోష్ హేజిల్ వుడ్ పెవిలియన్ కు పంపాడు. తర్వాతి ఓవర్లోనే నిశాంత్ సింధు (5) కూడా ఔట్ కావడంతో జీటీ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇక పవర్ ప్లేలో 51 పరుగులు సాధించి, టార్గెట్ కు చాలా దూరంగా జీటి ఇన్నింగ్స్ సాగింది. ఆ తర్వాత కూడా వరుస విరామాల్లో వికెట్లను జీటీ కోల్పోయింది. వాషింగ్టన్ సుందర్ (8), జాసన్ హోల్డర్ డకౌట్ అవడంతో జీటీ కోలుకోలేక పోయింది. మరోవైపు వరుసగా వికెట్లు పడుతున్నా, తెవాటియా.. ఎదురు దాడికి దిగాడు. ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రెచ్చిపోయాడు. తొమ్మిదో వికెట్ కు మహ్మద్ సిరాజ్ (5) తో కలిసి 68 పరుగులు జోడించాడు. ఇందులో సింహభాగం పరుగులను తెవాటియానే సాధించాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో అర్ధ సెంచరీని తెవాటియా పూర్తి చేసుకున్నాడు. కాసేపటికే తను ఔట్ కావడంతో జీటీ ఇన్నింగ్స్ ముగిసింది. ఓవరాల్ గా డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగి, ఆర్సీబీ వరుసగా రెండోసారి ఫైనల్లోకి దూసుకు పోవడంపై ఆ జట్టు ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలనం నమోదు చేశాడు. చండీగఢ్ వేదికగా సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో 14ఏళ్ల రికార్డ్?ను బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్?లో తొలి నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఇందులో 8 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే ఐపీఎల్?లో సింగిల్ సీజన్?లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్?గా వైభవ్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో వైభవ్ 61లి సిక్స్?లు బాదాడు. దీంతో మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ రికార్డ్ తుడిచిపెట్టుకుపోయింది. అతడు 2012 ఎడిషన్?లో 59 సిక్స్?లు కొట్టాడు. ప్రస్తుత సీజన్?లో వైభవ్ ఆ రికార్డును బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. ఇదే మ్యాచ్?లో క్రిస్ గేల్? పేరిట ఉన్న మరో రికార్డ్?ను కూడా వైభవ్ బ్రేక్ చేసేలా కనిపించాడు. హాఫ్ సెంచరీ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు ఎడాపెడా ఫోర్లు, సిక్స్?లు బాదేశాడు. 28 బంతుల్లోనే 97 పరుగులు చేశాడు. దీంతో గేల్ పేరిట ఉన్న ఐపీఎల్? చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ (30 బంతుల్లో) రికార్డ్?ను బ్రేక్ చేస్తాడని అనుకున్నారంతా. వైభవ్ ఊపు చూస్తే చేసేలాగే కనిపించాడు. కానీ ప్రఫుల్ హింగే వేసిన ఓ చక్కటి బంతికి భారీ షాట్ ఆడబోయి ఫీల్డర్?కు చిక్కాడు. దీంతో 97 వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ పెవిలియన్?కు చేరాడు. ఈ ఇన్నింగ్స్?లో 5 ఫోర్లు, 12 సిక్స్?లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 334.48 కావడం మరో విశేషం. రాజస్థాన్ ఇన్నింగ్స్ విషయానికొస్తే, తొలుత ధారాళంగా పరుగులిచ్చినా డెత్ ఓవర్లలో సన్?రైజర్స్ కట్టుదిట్టంగా బంతులేసింది. చివరి నాలుగు ఓవర్లలో 36 రన్స్? మాత్రమే ఇచ్చారు. ఇక 20 ఓవర్లలో రాజస్థాన్ 8వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. వైభవ్ (97)తోపాటు ధ్రువ్ జురెల్ (50) మెరుపు ఇన్నింగ్స్? ఆడాడు. రియాన్ పరాగ్ (26 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. సన్?రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే 3, శివాంగ్ కుమార్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ మలింగ తలో వికెట్ పడగొట్టారు.




# టీ20 క్రికెట్ హిస్టరీలోనే సరికొత్త మైలురాయి



ఇండియన్ ప్రీమియర్ లీ 2026 క్వాలిఫయర్ 1 మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పతిదార్ హిస్టారికల్ పర్ఫార్మెన్స్ తో సరికొత్త చరిత్ర సృష్టించాడు. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో పాటిదార్ బౌండరీల వర్షం కురిపించాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 33 బంతుల్లోనే 5 ఫోర్లు, 9 భారీ సిక్సర్ల సాయంతో 93 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ ఆడే క్రమంలో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో తన మొత్తం సిక్సర్ల సంఖ్యను 41 కి చేర్చాడు. ఈ అద్భుతమైన ఫీట్ ద్వారా ఒకే టీ20 టోర్నమెంట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన కెప్టెన్‌గా ప్రపంచ క్రికెట్ లోనే సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఒకే టీ20 సిరీస్ లేదా టోర్నమెంట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్ రికార్డు గతంలో రాజస్థాన్ రాయల్స్ ప్రెసెంట్ కెప్టెన్ రియాన్ పరాగ్ పేరిట ఉండేది. 2023-24 డొమెస్టిక్ సీజన్ లో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అస్సాం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ మొత్తం 40 సిక్సర్లను పరాగ్ సాధించాడు. తాజా మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై 9 సిక్సర్లు బాదడం ద్వారా రజత్ పతిదార్ ఆ మార్కును అధిగమించి 41 సిక్సర్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. పతిదార్ బ్యాటింగ్ పవర్ చూసి స్టేడియంలోని ఫ్యాన్స్ అంతా ఫుల్ జోష్ లో మునిగిపోయారు.ఇక ఐపీఎల్ రికార్డుల విషయానికి వస్తే ఒకే ఐపీఎల్ సీజన్ లో కెప్టెన్‌గా అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు ఇప్పటివరకు శ్రేయస్ అయ్యర్ పేరిట ఉండేది. ఆయన ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహిస్తూ 39 సిక్సర్లు బాదాడు. గుజరాత్ టైటాన్స్ తో జరిగిన క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా పాటిదార్ ఆ రికార్డును ఈజీగా క్రాస్ చేశాడు. ఒక ఐపీఎల్ ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఏకైక కెప్టెన్‌గా సరికొత్త మైలురాయిని సెట్ చేశాడు. కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ పతిదార్ ఆడిన ఇన్నింగ్స్ ఆర్సీబీని మెరుగైన స్థితిలో నిలిపింది.గుజరాత్ తో జరిగిన ఈ నాకౌట్ మ్యాచ్ లో పతిదార్ సిక్సర్ల విధ్వంసం అతడిని ఐపీఎల్ ఎలైట్ లిస్ట్ లో చేర్చింది. ఒకే మ్యాచ్ లో 9 సిక్సర్లు కొట్టడం ద్వారా ఐపీఎల్ లో ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్, ఇషాన్ కిషన్ వంటి ప్లేయర్లను ఆయన వెనక్కి నెట్టారు. క్వాలిఫయర్ 1 లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన మ్యాచ్ లో ఆర్సీబీ కెప్టెన్ చూపించిన ఈ అగ్రెసివ్ బ్యాటింగ్ శైలి జట్టుకు భారీ స్కోరు అందించడమే కాకుండా ఫైనల్ చేరాలనే నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

# రాజా రణధీర్ కన్నుమూత



భారత మాజీ షూటర్, ఒలింపియన్ రణధీర్ సింగ్ (79) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రణధీర్ బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. రణధీర్ మరణాన్ని నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి రాజీవ్ భాటియా ధ్రువీకరించారు. భారత క్రీడా రంగంలో రాజా రణధీర్? చెరగని ముద్ర వేశారు. ఆయన మరణంతో క్రీడా లోకం దిగ్భ్రాంతికి గురైంది. పంజాబ్‌లోని పాటియాలా రాజ కుటుంబంలో రణధీర్ సింగ్ జన్మించారు. ఆయనకు భార్య వినిత, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందులో చిన్న కుమార్తె రాజేశ్వరి కూడా ఒక షూటర్ కావడం విశేషం. అయితే కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఇటీవల ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (రాజూా) అధ్యక్ష పదవికి ఆయన రాజీనామా చేశారు. ఇక బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలోనే కన్నుమూశారు. రణధీర్ తన కెరీర్‌లో అనేక ప్రధాన మైలురాళ్లు సాధించారు. 1978 ఆసియా క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచారు. దీంతో భారత్ తరఫున స్వర్ణ పతకం గెలిచిన భారత తొలి షూటర్‌గా రణధీర్ సింగ్ చరిత్ర సృష్టించారు. బ్యాంకాక్ వేదికగా జరిగిన ఈ క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో చరిత్రాత్మక స్వర్ణ పతకం గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారు.ఆ తర్వాత క్రమంగా గొప్ప షూటర్లలో ఒకరిగా ఎదిగారు. ఆయన రికార్డు స్థాయిలో ఐదు ఒలింపిక్ క్రీడల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించారు. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియాకు రణధీర్ 1991 నుంచి 2015 వరకు సెక్రటరీ జనరల్‌గా సేవలందించారు. ఇక 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగిన ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా 44వ సర్వసభ్య సమావేశంలో రణధీర్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి భారతీయుడిగానూ నిలిచారు. ఈ పదవిలో రణధీర్ 2028 దాకా ఉండాల్సింది. అయితే, ఈ ఏడాది ప్రారంభంలో ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆయన పదవికి రాజీనామా చేశారు. రణధీర్ సింగ్ భారత, ఆసియా క్రీడా సంస్థలలో వివిధ పరిపాలనా పదవులను కూడా నిర్వహించారు. ఆయన 1987 నుంచి 2012 వరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు. అదనంగా, రణధీర్ 2001 నుంచి 2014 వరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ లో సభ్యుడిగా ఉన్నారు. రణధీర్ సింగ్ షూటింగ్ క్రీడల అభివృద్ధికి, ఒలింపిక్ ఉద్యమానికి అమూల్యమైన కృషి చేశారు. రణధీర్ విశిష్ట క్రీడా జీవితంలో 5 ఒలింపిక్ క్రీడలలో పాల్గొనడం, 1978లో బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా క్రీడలలో ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించడం వంటివి ఆయన కెరీర్?లో అత్యుత్తమ మైలురాళ్లు.

## అందుకే ప్రఫుల్ హింగేను తీసుకున్నాం: ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని వా=ం కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన ప్యాట్ కమిన్స్.. ప్రఫుల్ హింగే తుది జట్టులోకి వచ్చాడని చెప్పాడు. టీమ్ వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఫైనల్స్ ఆడిన అనుభవం ఈ మ్యాచ్‌లో ఉపయోగపడుతుందా? అంటే అవునని చెప్పలేను. కానీ ఆ అనుభవంతో కాస్త రిలాక్స్ అవ్వచ్చు. కానీ అత్యుత్తమ క్రికెట్ ఆడాల్సిందే. మేం మా జోరును కొనసాగించాలనుకుంటున్నాం. మేం మా వ్యూహాలను అమలు చేసే ప్రయత్నం చేస్తాం. మా సహజమైన బలాలపైనే ఆధారపడుతాం. తుది జట్టులో ఒక మార్పు చేశాం. ప్రఫుల్ హింగే తుది జట్టులోకి వచ్చాడు.టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకోవాలని ముందుగా ఏం అనుకోలేదు. ఇక్కడ ఛేజింగ్‌కు అనుకూలంగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నాం. టాస్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వలేదు. టాస్ ఓడినా మాకు జరిగే నష్టం ఏం ఉండేది కాదు. మేం బంతితో ఈ మ్యాచ్‌ను ప్రారంభించాలనుకుంటున్నాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిస్తే ఏం ఎంచుకోవాలనే విషయంలో తాము కూడా గందరగోళంగా ఉన్నామని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. కానీ ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. 'ఈ మైదానంలో ఛేజింగ్ రికార్డ్ బాగుంది. ఆ రికార్డ్‌ను మార్చేందుకు ఇది మంచి సమయమని భావిస్తున్నా. ఈ మైదానంలో మాకు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడు గెలిచాం. ఇక్కడ లక్ష్యాలను ఛేదించడంతో పాటు డిఫెండ్ కూడా చేసుకున్నాం. ఈ సెంటిమెంట్‌ను అలానే కొనసాగించాలనుకుంటున్నాం.ఈ మ్యాచ్ ఆడటానికి నేను ఫిట్‌గా ఉన్నాను. తప్పక గెలవాల్సిన పరిస్థితి కాబట్టి కసిని పెంచవచ్చు. మ్యాచ్ గెలవడం మినహా మాకు మరో ఆప్షన్ లేదు. గెలుపు కోసం మా సాయశక్తులా ప్రయత్నిస్తాం. మా 100 శాతం పోరాడిన తర్వాత గెలిచినా.. ఓడినా సంతోషంగా ఉంటాను. విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999